# దేవునితో నా దైనిక నడక
# 2

## ఆత్మ సంబంధమైన స్థితి (2)

"ఎద్దుల అమ్మకం" – ఆత్మ సంబంధమైన స్థితిలో – హెచ్చు స్థాయిలో అక్కర మరియు కార్యకలాపాన్ని మనం చూస్తున్నాం. ఎక్కువ భాగం మూఢ నమ్మకం, పనికి మాలినదైయుంది. లోతైన భక్తి లేక ఆత్మ సంబంధమైన స్థితి మరొక పిల్ల చేష్టల భ్రాంతికి క్షీణించకూడదు.

మన గత పాఠంలో నుండి నకిలీ భక్తి యొక్క చర్చను కొనసాగించుతూ, ఆత్మ సంబంధమైన స్థితి ఏది కాదో యింకను చూద్దాం:

(3) అది తెలివి లేనిది మరియు మూఢ నమ్మకంతో కూడింది కాదు. జనులు నేడు తమ కండ్లతో వింటూ, తమ మనస్సుతో ఆలోచిస్తున్నారు. ఆత్మీయ భక్తి ఉద్వేగ పూరితమైనదై యుండాలంటే, వివేకము గలదైయుండాలి. "నేను ఫీలౌతున్నాను, గనుక నమ్ముతున్నానని" జనులంటారు. "ప్రతివాడు క్రైస్తవుడైనప్పుడు, ఎవడూ క్రైస్తవుడు కాడు." మనస్సుకు మేత వేయకుండ "హృదయాలను వేడెక్కించలేవు.' ' పరిశుద్ధంగా ఉండకుండ సంతోషంగా ఉండడానికి ప్రయత్నించకు.

(4) అది అనుభూతి వాదం కాదు. "మర్మమైన, అర్థంకాని, పురిపెట్టేడి" దానికి సహోదరులు ఎల్లప్పుడు పడిపోతారు. భ్రష్టత్వంతో కూడిన ఆత్మ సంబంధమైన ఆహారం క్రైస్తవులను పెంచలేదు. తిక్క పనులకు జనులు ఆత్మీయ భక్తి అని పేరు పెట్టారు. ఆత్మ సంబంధమైన స్థితిని జనులు తప్పుడు స్థలాల్లో వెదకుతున్నారు. ఉల్లాసం "లోపల" ఉంది. ప్రజలకు "దేవుని గూర్చిన అనుభవం" కావాలి, దేవుడు అక్కర లేదు. మనకు "ఆత్మ యుగం" లేక "యుగానికి" సంబంధించిన ఆత్మ ఉండబోతుందా? "యేసును గూర్చి కొద్దిగా," మంత్రానికి సంబంధించిన కొంచెం, కొంత స్త్రీ ఉద్యమం, "జ్ఞానం," పాచికలు, మంత్రాలు, గురువులు, వగైరాలకు మత ప్రవేశం జరిగింది. వీటివలన మూఢ నమ్మకాలు వచ్చాయి గాని, ఆత్మీయ భక్తి రాలేదు. సర్వే చేయబడినవారిలో ఇరవై శాతం దైవ ప్రత్యక్షత ఆ సంవత్సరంలో జరిగినట్టు చెప్పుకున్నారు. ముప్పది మూడు శాతం మర్మమైన అనుభవం పొందినట్టు చెప్పుకున్నారు. తనకు ఏదో "అనుభూతి" కలిగిందని నమ్ముతున్నవానితో లేఖనాలను ఉపదేశించే వ్యక్తి సమాచారాన్ని అందించలేకపోయాడు.

ఇప్పుడు ఆత్మ సంబంధమైన స్థితి (భక్తి) అంటే ఏదో చూద్దాం:

1 అది న్యాయ సమ్మతమయింది. భక్తి అనేది సత్యంచే ఆరంభమై దానిచేతనే నిలువవలసియుంటుంది. మనస్సాక్షి ఒప్పింపబడిన దానిపై కట్టవలసి ఉంది; ఒప్పింపబడినది సత్యంపై కట్టవలసియుంది. సత్యం లేకుండ, ఆత్మీయ భక్తి అనేది – "తెలివి తక్కువ తనం విత్తబోయినట్టుంటుంది," ఒకడు ఆత్మ సంబంధియై ఉండాలంటే – అతడు వినాలి,

వివేచించాలి మరియు సత్యాన్ని ఎరగాలి. ఉద్వేగం యొక్క చుక్కాని న్యాయ సమ్మతమైనదై ఉండాలి. ఆత్మ సంబంధమైన స్థితి లేక భక్తి, మొదట న్యాయ సమ్మతమయ్యింది.

2. అది బైబిలుపై ఆధారపడింది. బైబిలుననుసరించి ఉండు. లేఖనాలకు వేరుగా దేవునితో ఆత్మ సంబంధమైన బాంధవ్యం ఉండనేరదు. ఆత్మసంబంధమైన భక్తి అనేది "వాక్యపు ప్రాధాన్యత గలదై"యుండాలి. పాపం చేయకుండునట్లు దావీదు వాక్యాన్ని తన హృదయములో ఉంచుకొన్నాడు (కీర్తన. 119:11). "దేవుడు నాతో మాట్లాడాడు" అని నేడు ప్రజలు అంటూ ఉంటారు. వారు ప్రవక్తలా? బైబిలు అపరి పూర్ణమైనదా? వారి "ప్రత్యక్షత" లేఖనాలకు సాటియైనదా? దేవునియందు విశ్వాసముంచడం అనేది ఒక తీర్మానం, అది ఉద్వేగం కాదు. మనం దేవుని నమ్మగలమా? మనం బైబిలును నమ్మగలమా? మనం సంఘాన్ని ప్రేమిస్తామా? ఈ ప్రశ్నలకు జవాబు మన ఆత్మీయ భక్తి లోతును దాని పనిని తీర్మానిస్తుంది.

లోక సంబంధమైన జనాలకు ఉపదేశింప దేవుడు ఆమోసును పంపాడు. వారి ప్రాథమిక సమస్య ఏమి? దేశంలో కరవు కలుగబోతుందని ఆమోసు చెప్పాడు – అది ఆహారం లేనిది కాదు, కాని దేవుని వాక్యం వినడానికి కరవు (ఆమోసు 8:11). "యజమానుని బల్లవద్ద" సహోదరులు ఆకలి బాధతో చావనున్నారు. జ్ఞానం లేక మనం నశించుతున్నాం (హోషేయ 4:6). క్రైస్తవులు వాక్యంచేత జన్మించారు, వాక్యంచేతనే వారు పెంచబడతారు లేక ఎదుగుతారు.

3. అది నిజం (యథార్థం, అసలైన, శుద్ధమైనది, అధికార పూర్వకమైనది). ఆరాధనను గూర్చి మహా గొప్ప సత్యం యాకోబు బావివద్ద ప్రభువైన యేసుచే బోధింపబడింది: "దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను ఆరాధింప వలెను" (యోహాను 4:24). సత్యమంటే సత్యమే, అయితే "ఆత్మ" ఏమిటి? న్యాయ బుద్ధి! ఇశ్రాయేలీయులు అర్పించిన బలులవలన దేవుడు "విసిగిపోయాడు" (యెషయా 29:13 చూడు). ఎందుకు? ప్రజలు వేషధారులు. వారు దేవుని వ్యర్థముగా ఆరాధించారు (మత్తయి 15:8, 9). "హృదయశుద్ధి గలవారు దేవుని చూచెదరు" (మత్తయి 5:8). ఆత్మ సంబంధమైన స్థితి లేక భక్తి పవిత్రమైన, న్యాయ బుద్ధిగల హృదయములనుండి ఆరంభమౌతుంది. మనం ఆయనను వెదుకుతాం, మనలను కాదు. "నీ చిత్తము నెరవేరును గాక" (మత్తయి 6:10; 26:42). దేవునిలా ఉండ ప్రయత్నించకు, అది నీవలన కాదు. నరమాత్రుడుగా ఉండు, నీవు నీవులాగానే ఉండు, నీవు మరొకడివి కాలేవు.

4. అది అణకువ. ఆత్మ సంబంధమైన భక్తికి సారం ఆధారపడడమే. భక్తిని సంపాదించుకొనడం నిచ్చెన ఎక్కిన రీతియన్నట్లు అనేకులు తలంచుతారు. "ఆత్మ సంబంధమైన నిచ్చెన" ఏదీ లేదు. కల్వరి వద్ద దేవుడు సిలువనే ఉంచాడు గాని, నిచ్చెనను ఉంచలేదు! "యాకోబు నిచ్చెనను" యాకోబు ఎక్కలేదు; దేవదూతలు ఎక్కుచు దిగుచునుండిరి (ఆది. 28:12). భక్తికి మార్గం (దిగడం) క్రిందికి గాని, పైకి కాదు. మొదట అణకువను చేపట్టు! భక్తి అనేది "స్వాతంత్ర్యం" కాదు; అది ఆత్మ సంబంధమైన నిస్సహాయత (ఆధారపడడం). ప్రార్థన నిస్సహాయత యొక్క స్వరమైయుంది. ఆత్మ సంబంధంగా అతిశయించేవారు నిజంగా ఆత్మ సంబంధులు కారు. భక్తి అనేది సూక్ష్మ బుద్ధికి వ్యతిరేకమయ్యింది కాదు. ఆత్మ సంబంధమైన స్థితి నవ నవీన భ్రాంతి కాదు – అది అతి ప్రాచీన సత్యమైయుంది.

# విశ్వాసపు నడక

## (హెబ్రీ. 11[1])

"వెలి చూపువలన కాక విశ్వాసమువలననే నడుచుకొనుచున్నాము" (2 కొరింథీ. 5:6).

దేవునితో మన దైనిక నడక "విశ్వాసపు నడక"యైయుంది. దేవునియందు మనకున్న విశ్వాసాన్ని బట్టి నడుస్తాం. ఒక సెకండు కూడా మనం పరిపూర్ణులమై యుండలేం. అయితే ఒక్కొక్క రోజు మనం విశ్వాస్యత గలవారమై ఉండవచ్చు. అనుదినం మనం నమ్మకంగా ఉన్నట్టయితే, ఏ దినాన ప్రభువు వచ్చినా సమస్య లేదు. పరలోకపు "కీర్తి భవనం" – చరిత్రలో గొప్ప పరిశుద్ధులు తమ విశ్వాసాన్ని జీవితంగా ప్రదర్శించారు. అందులో తేటగా లోపించిందేమో గమనించు – మేలైన సూక్ష్మత, స్వయం మర్యాద, అందమైన రూపం, తలాంతు, విజయం – అనేవి. లక్ష్య సాఫల్యాన్ని దేవుడు మననుండి కోరలేదు, నమ్మకత్వాన్ని ఆయన కోరాడు, సమానమైన సామర్థ్యతలను దేవుడు కోరలేదు; కనీసం ఆయన సమానమైన విశ్వాసాన్ని కూడా కోరలేదు – విశ్వాస్యతనే కోరాడు. ఉన్నపాటున నీవు నమ్మకంగా ఉన్నావా?

### జీవితమేదో అదే విశ్వాసం

విశ్వాసము విస్మరింపకూడనంత పెద్దది. అది ఏమి చేస్తుందో ఏమి చేయదో మనం తెలిసికోవాలి. మనకు తెలిసినా తెలియకపోయినా, మనమందరం "విశ్వాసంవలన నడుస్తాం." ప్రతి ఆలోచన ప్రతి చర్య విశ్వాసాన్ని ప్రత్యక్షపరచుతూ ఉంటుంది. విశ్వాసం జీవితం కొరకు; జీవితమే విశ్వాసం. మనిషి ఏమి నమ్ముతున్నాడో అట్టిమనిషై ఉంటాడు. "నా విశ్వాసం మేరకు నేను జీవించడం లేదని" కొందరు విలపిస్తారు. అవును, నీవు జీవిస్తావు! తప్పి పోవడమనేది నీ విశ్వాసంలో ఉంది. నీవు ఏమి చేస్తున్నావో అది నీ విశ్వాసాన్ని తీర్మానం చేస్తుంది. నీ నమ్మికలు నీ ప్రవర్తనను తీర్మానించలేకపోతే, అలాటప్పుడు నమ్మికలు ఎందుకుండాలి? విశ్వాసమనేది "నమ్మికయందు నమ్మిక యుంచడం" కాదు. విశ్వాసానికి ఒక ఆబ్‌జెక్ట్ ఉంది. నీవు ఎవరినో దేనినో నమ్ముతావు. "నమ్మికయందు నమ్మికయుంచడం" గారడి, మూఢ నమ్మకం, తెలివి తక్కువ తనం. విశ్వాసమే రక్షించలేదు; దేవుడు రక్షిస్తాడు! విశ్వాసం దేవునియందు నమ్మికయుంచుతుంది.

మనిషి విశ్వాసం దేవుని శక్తికంటె బలమైనది కాదు. నేడు మన విశ్వాసపు గురి లేక కర్మను గూర్చి గాక మనం మన విశ్వాసాన్ని గూర్చియే బహు ఎక్కువగా మాట్లాడుతూ ఉంటాం. క్రీస్తు మన విశ్వాసమునకు కర్త. నీ విశ్వాసాన్ని గూర్చి నీవు డంబంగా

చెప్పుకుంటావు. శక్తి మహిమ అనేవి నమ్మబడేవానిలో ఉన్నాయి గాని నమ్మేవానిలో లేవు. క్రియలకంటె విశ్వాసము యోగ్యమైనదేమీ కాదు.

మనం చెప్పేది చేసేది ప్రతిదీ మన విశ్వాసపు ప్రతిఫలంగా వస్తుంది. రోడ్డులో ఒక ప్రక్కన వాహనాన్ని ఎందుకు నడుపుతాం? మనం చట్టం యొక్క అధికారాన్ని నమ్ముతాం. రోడ్డుకు కాని ప్రక్కన నడిపితే ఏర్పడే ప్రమాదాన్ని గూర్చి మనం నమ్ముతాం! మనం నైపుణ్యంలో, విద్యలో, సిద్ధపాటులో, జనులలో, భవిష్యత్తులో, డబ్బులో, విజయంలో, పలుకుబడిలో, "రాజ్యాంగ న్యాయంలో", సంస్కృతిలో, కుటుంబంలో, రాజ్యాంగంలో, భోజనాల్లో, వ్యాయామంలో, మన పతాకంలో, చరిత్రలో, మంచితనంలో, యథార్థతలో, ఘనతలో యింకను అనేక విషయాలలో మనం నమ్మిక యుంచుతాం. మనం వైద్యులను నమ్ముతాం గనుక కఠినమైన చికిత్సలకు మనలను లోబరచుకొంటాం. పైలట్లమీద నమ్మకం ఉంచుతాం, గనుక విమానాల్లో ప్రయాణం చేస్తాం.

మన విశ్వాసం మనచేత (ప్రత్యేకించి యువకులను) వింతైన పనులు చేయిస్తుంది. క్షౌరం చేసికొని, మంచిగా ఎందుకు దుస్తులు ధరించుతాం? దానివలన అంగీకారం, సరదా, విజయం ప్రసాదిస్తుందనే నమ్మకం ఉండడం చేతనే. సమకాలిక ఒత్తిడులు కూడా పెద్దవారిమీద ప్రభావాన్ని కనుపరచుతాయి. "మనకు అవసరం లేని వస్తువులు కొనడానికి, మనకు యిష్టంలేని ప్రజలను ఫూల్ చేయడానికి మనం డబ్బు ఖర్చుపెట్టనక్కర లేదు" అని ఒక వ్యక్తి అన్నాడు. మనం అప్పులలో ఎందుకు ఉన్నాం? మనకు ఏవో కావాలి అని మనం కోరుకున్నాం. ఒక వారమంతా తంటాలు పడి క్రీడల టికెట్లు ఎందుకు సంపాదించాం? మనం అవసరమని నమ్మియున్నాం గనుక. ఇంతకు సమస్య విశ్వాసం కాదు, ఎందుకంటె మనమందరం నమ్మికయుంచుతాం – ఎవరియందు? మనం దేనిలో నమ్మకముంచుతాం? మనం ఏమి నమ్ముతున్నామో ఎందుకు నమ్ముతున్నామో మనకు తెలియవలసిన అవసరం ఉంది.

మనకు తెలియనివాటియందు మనం నమ్మికయుంచుతాం. నీవు ఎరుగనిది నిన్ను చంపవచ్చు. మన నాగరికత తన కండ్లతో వింటుంది, దాని భావాలతో ఆలోచిస్తుంది. లేఖనాలు యిలా అంటున్నాయి: "కాగా వినుటవలన విశ్వాసము కలుగును; వినుట క్రీస్తును గూర్చిన మాటవలన కలుగును" (రోమా 10:17). మన విశ్వాసం తప్పు మూలంనుండి రావచ్చు: మన బుద్ధిహీనతలోని ఎక్కువ భాగాన్ని యిది వివరిస్తుంది.

తప్పు అని మనకు తెలిసిన సంగతులను మనం నమ్ముతాం. లేకుంటే, ఒకడు డ్రగ్స్ ఎందుకు వేసికుంటాడు? లేక మితిమించిన బరువుగా ఎందుకు ఉంటాడు లేక డాక్టరు సలహాను ఎందుకు నిర్లక్ష్యపెడతాడు? మనకు మనమే బహు ఘోరమైన శత్రువులమై యుంటాం. నమ్మకస్థుడుగా ఉండే దానికంటె ఒకడు మూఢ భక్తుడై ఉండడం సులభం. నీ విశ్వాసం నిన్ను ఎత్తి పట్టక పోయినట్టయితే, నీవు దానిని చేపట్టవద్దు. తాము చెడ్డవారై యుండినట్టు ఎరిగిన జనులతో పరలోకం నిండిపోతుంది; తాము మంచివారని తలంచిన జనులతో నరకం నింపబడుతుంది.

మనం కొన్నింటిని నమ్ముతాం. మనం ఎరిగియుండకపోయినా వాటిని ఎరిగినట్టు మనం తలంచుతాం. గతంలో ఉన్నవారికి ఏమీ తెలియదని, ప్రస్తుతమందున్నవారికి

అంతా తెలుసునని నాగరికత అంటుంది. నీవు ఎంత తెలివి తక్కువ తనానికి దిగజారవచ్చో? ఇరవై ఒకటవ శతాబ్దపు భ్రమ ఆరంభంకంటె హీనమైపోయింది. అన్ని జవాబులు కనుగొన్నట్టు చెప్పుకొన్నవారికి అవి లేవు! (లేకుండానే పోయాయ్).

మనం ఏమి నమ్ముతామో మనం అదే అయ్యుండగా, మనం ఏమి నమ్ముతున్నామో వెంటనే దాని విషయమై జాగ్రత్తపడాలి. మన నాగరికత ఎక్కువగా – అంతరంగిక జ్ఞానం, మర్మవాదం, మనోతత్వ శాస్త్రం, ఫీలింగ్స్, అప్పటికప్పుడే స్వస్థతలు వగైరాల మీద ఆధారపడియుంది. ఈ పరిష్కారాలు చెడ్డ సంగతులను మరింత చెడ్డవిగా చేస్తాయి. మన విశ్వాసంలో “అర్థ రహితమైనవి” ఉండకూడదు. మన మనస్సులను పోషించుకొనకుండనే మన స్వనాశనానికి మన హృదయాలను వేడెక్కించుకుంటున్నాం. మనం ఏది నమ్ముతున్నామో, అది లెక్కకు వస్తుంది. “నీవు మంచిగా ఫీలైనట్టయితే, అలాగే చేయి” అనేది మంచిగా వినిపించవచ్చును గాని, అది ఒక చెడ్డ విశ్వాసం. విశ్వాసాన్ని నీవు ఎన్నడు వదలుకోవు, ఒక దానిని మరియొక దానికి మార్చుకుంటావు. విశ్వాసమనేది భూమిమీద చాల ఆచరణ – అభ్యాసం చేసేదైయుంది. విశ్వాసమనేది జీవిత విధానము, జీవించవలసినదియునైయుంది. విశ్వాసులు వారి విశ్వాసం మేరకు జీవించారు.

గనుక, గొప్ప విలువ సత్యం మీద నిలుపవలసియుంటుంది. “సత్యమును గ్రహించెదరు; అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయును” (యోహాను 8:32). “–నేనే మార్గమును, సత్యమును, జీవమును; నా ద్వారానే తప్ప యెవడును తండ్రియొద్దకు రాడు” (యోహాను 14:6). సంపూర్ణ సత్యం ఏదీ లేదని అంగీకరించడం ఆత్మహత్య చేసికొనడమే! జీవితం జీవించే సత్యం మీద ఆధారం చేసికోవాలి. జీవితం యొక్క ఉద్దేశమే సత్యాన్వేషణ కొరకై ఉంది. “సత్యమును అమ్మివేయక దాని కొని యుంచుకొనుము” (సామె. 23:23). సమాజం సత్యంవలననే నిలిచియుంటుంది. సత్యమే మన విశ్వాసమైయుండాలి. విశ్వాసమనేది “నీ బరువు యావత్తు దానిమీద పెట్టుటదైయుంది.” సత్యం మాత్రమే యోగ్యత లేక అర్హత పొందుతుంది. విశ్వాసము “నా విశ్వాసమునందు” కాదు; విశ్వాసము సత్యమునందు. విశ్వాస సారము విశ్వాసంతో నింపబడి ఉండడం మాత్రమే. విశ్వాసం అన్నింటికి జవాబులివ్వదు. జవాబులు లేకుండ విశ్వాసం మనలను బ్రదుకనిస్తుంది. విశ్వాస సంబంధమైన జీవితం, నిత్య జీవాన్ని సంపాదించలేదు; అది నిత్యజీవం. అనుదినము నీకు నీవే సువార్తను ప్రకటించుకో. నీ ప్రకటనను నీవు నమ్ముకో! విశ్వాసమంటే నీకు దేవుడు కావాలి, యింకేదీ కాదు. జీవితాలను మార్చి పరిశుద్ధులను పెంచడంలో విశ్వాసంవంటిది మరొకటి ఏదీ లేదు. విశ్వాసం లేకుండ నమ్మకస్థుడవై ఉండడం అసంభవం. అనుదినం కేవలం నమ్మకమైన వాడవైయుండు.

సరియైన క్రమంలో, వాస్తవాలు, విశ్వాసము, ఫీలింగ్స్ ఉన్నాయి. విశ్వాసానికి ముందు వాస్తవాలు వస్తాయి, అది ఫీలింగ్స్‌కు ముందు వస్తుంది. “నీ ఫీలింగ్స్‌తో విశ్వాసానికి రాలేవు.” విశ్వాసం ఒక కంటిని వాస్తవం మీద ఉంచుతుంది. ఇది విశ్వాసాన్ని క్షేమంగా ఉంచుతుంది. ఫీలింగ్స్ మీద దృష్టి కేంద్రీకరింపబడేలా వాస్తవం మీదనుండి విశ్వాసం తన కన్నును తీసివేసిందంటే – అటు విశ్వాసము, యిటు ఫీలింగ్స్ దెబ్బ తింటాయి. కుటుంబం మీద దృష్టి నిలుపకు, దేవునిమీద కేంద్రీకరించు. కుటుంబం ఎన్నడూ విగ్రహంగా

మారకూడదు. విశ్వాసం దేవుణ్ణీ ఆయన మాటనీ అంగీకరించడమైయుంది. నీకు ఆరోగ్యకరమైన విశ్వాసముందా లేక అనారోగ్యమైన విశ్వాసం ఉందా?

## విశ్వాసం నమ్ముతుంది

విశ్వాసము మానసిక అంగీకారం, పూర్ణ హృదయపు నమ్మిక, సంపూర్ణ విధేయతయునై యుంది. దేవుడు ఎంతటి మహిమాయుక్తమైనవాడో ఎంత ఉత్తముడో మనం నిజంగా గ్రహించినప్పుడు, అప్పుడు మనం మన జీవితాలను ఆయనకు సమర్పించుతాం. మనం దేవుని నిజంగా ఎరిగియున్నట్టయితే, మనం పాపము చేయము. దేవుడు దేవుడే, నరుడు దేవుడు కాడు. ఇది వాస్తవం: దేవుడు దేవుడైయున్నాడు. విశ్వాసం: ఆయన నా దేవుడై యున్నాడు! అలా నమ్మికయుంచడంలో నరుడు తన మానవత్వాన్ని ఒప్పుకొంటున్నాడు. నరుడు పాపంతో నశించి, నిస్సహాయుడై నరకానికి పాత్రుడౌతాడు. భక్తి యొక్క సారం ఆధారపడడం. సహాయం కొరకు రక్షణ కొరకు, నరుడు వెలుపల చూడవలసివస్తుంది. నమ్మునంతగా నరుడు అణకువ చూపవలసినవాడై ఉన్నాడు. మనుష్యుడు అణచబడేవరకు అతడు విశ్వసింపలేడు. ఇందువలననే దేవునికి లోబడడంకంటె ఆయనను నమ్మడమే కొన్ని సార్లు ఎక్కువ కష్టంగా ఉంటుంది. మన జీవితాలు క్రీస్తునకు లోబరచడం కంటె మనం ఎరిగిన దానిని నమ్మడం సులభంగా ఉంటుంది. విశ్వాసము "వ్యాపారపు లావాదేవీలు" కాదు; దేవునితో కాంట్రాక్ట్ కాదు. విశ్వాసం లోబరచుకొనడమైయుంది. విశ్వాసానికి యోగ్యత ఏమీలేదు. దేవునికే మహిమ కలుగును గాక!

తలకిందులుగా ఏది జరుగుతుందో దానియందు నమ్మికయుంచడమే విశ్వాసం కలిగియుండడం. ఆలోచించు! ఆదివారం ఏమి జరగనైయుందో (పునరుత్థానం) దాన్ని శిష్యులు ఎరిగియుంటే, వారు శుక్రవారం (సిలువ వేయబడాన్ని) తగినట్టు చేపట్టి యుండేవారే. మానసికంగా అబ్రాహాము ఇస్సాకును యివ్వగలిగాడు ఎందుకంటే, భవిష్యత్తు కొరకైన దేవుని వాగ్దానాలు ఇస్సాకు మూలంగా నెరవేర్చబడతాయని అతడు ఎరుగును. అబ్రాహాము తప్పక యిలా ఆలోచించియుంటాడు: "దేవా, అతన్ని చంపుమని నీవు నాకు తెలియజేశావు. నా పని లోబడడమే. నేను అతన్ని తప్పకుండ చంపివేస్తా. తిరిగి అతని బ్రతికించేది నీ పని" (ఆది. 22; హెబ్రీ. 11). గతంలో ప్రజలు ఎంత కొద్ది విశ్వాసం కలిగియున్నారో చూడడం మనకు సులభం. సరే, ఒక సంవత్సరం క్రింద నీవు దేన్ని గూర్చి ఎక్కువగా చింతిస్తుంటివి? మనం మన జీవితాలను వెనుకకు తప్పిపోయిన దాని విషయంలో మనం సిగ్గుపడమా? మనం ఏమి అయ్యుండాలని దేని విషయంలో ఎల్లప్పుడు పోరాడుతున్నామో అదే మనమైయున్నాం. క్రీస్తు "అల్ప విశ్వాసులారా" అని అన్నాడు (మత్తయి 6:30). "మా విశ్వాసము వృద్ధి పొందించు" మని మనం ఆయనను అడుగుతాం (లూకా 17:5). దేవుడు నమ్మదగినవాడేనా? నేను నిజంగా నమ్ముతానా? విశ్వాసం లోకానికి ఒక నిత్యత్వపు దృశ్యాన్ని యిస్తుంది: ప్రతి గడియయు దేవుని గూర్చి దేవుని యొక్క ప్రత్యక్షతయైయుంది. ప్రస్తుతం (వర్తమాన కాలంలో) – విశ్వాసంవలన జీవించడం నేర్చుకో.

విశ్వాసము అసాధ్యమందు నమ్మికయుంచుతోంది. మనకు సామాన్యమైన, చిన్న

బిడ్డవంటి విశ్వాసం అవసరం. శాంతా క్లాజునందు విశ్వాసముంచడానికి చిన్న పిల్లలకు సమస్యలేదు. కాని అసాధ్యమునందు నమ్మికయుంచడానికి పిల్లతనం అవసరముండదు. దేవుడు సాధ్యములకు మాత్రమే దేవుడు కాదు, అసాధ్యాలకు కూడా ఆయన దేవుడే (మత్తయి 19:26). పేతురు నీళ్లమీద నడిచాడు, కాని అతడు మునిగిపోయాడు (మత్తయి 14:28-31). తాను చేస్తున్నది చేయగలనని తాను నమ్మలేదు! దేవుడు తన శక్తిని కోల్పోలేదు. విశ్వాసం తప్పిపోలేదు. పేతురు తన విశ్వాసాన్ని అనుమానానికి మార్చు కున్నాడు. అతడు మునిగిపోయాడు.

అసాధ్యాలయందు మనమందరం నమ్మికయుంచుతాం. మనం ప్రాణమునందు నమ్మికయుంచుతాం. ప్రాణాన్ని వివరిస్తాం. భూమి యొక్క మరోవైపుకు మహా సముద్రాలు ఎందుకు పడిపోవడం లేదు. నీరు పల్లమెరుగుతూ ఉంటుంది. భూమిమీద మనం ఎక్కడ నిలబడినా (చివరికి దక్షిణ ధృవంలోనైనాసరే) మనం ఎల్లప్పుడు భూమిపైననే నిలిచి యున్నది. పొలంలో ఒక మూగ జీవి ఎలా గ్రుడ్డు పెట్టగలుగుతుంది? నరుడు – మహా గొప్ప ప్రయాసతో – గ్రుడ్డును తయారు చేయగలిగినట్టయితే అది పిల్లను చేయదు. 747 (జంబో జెట్) ఎగురగలుగుతుంది? జీవించడానికి విత్తనం ఎలా చస్తుంది? సృష్టించే మన దేవుడు, దాన్ని బ్రతికించగలడు! దేవుడు దేనికి శిల్పియు నిర్మాణకుడైయున్నాడో ఆ పట్టణానికి విశ్వాసులైన ప్రజలు ఎదురు చూచారు (హెబ్రీ. 11:10). విశ్వాస సంబంధమైన ప్రార్థన కొండలను సహా కదిలించగలదని ప్రభువు తెలియజేశాడు (మత్తయి 17:20; 1 కొరింథీ. 13:2). ఆయన జ్ఞాపకార్థ చిహ్నాన్ని మనుష్యులను ఆకర్షించే కార్యాన్ని చేయడానికి ఈ మాట చెప్పలేదు. ఇంతకు విషయం "కొండను కదిలించడం" కాదు; విషయం – "నన్ను కదిలించడమే." దేవుడు మార్చి, రక్షించి, నన్ను ఉపయోగించుకోగలడు!

స్వభావ సిద్ధంగానే, విశ్వాసంలో రిస్కు ఉంటుంది. విశ్వాసం శోధనను ఎదుర్కొంటుంది. ప్రస్తుతంలో నిమగ్నమైన మన భవిష్యత్తును రిస్కులో ఉంచుకుంటాం. ఇస్సాకును చేపట్టడానికి ముందు అబ్రాహాము ఇష్మాయేలు సంగతిని చెపట్టవలసినవాడైయున్నాడు! మనది "విశ్వాసపు శక్తియే" గాని, "నిగ్రహ శక్తి" కాదు. సిలువ యొద్ద దేవుడు ప్రతి దానికి సాహసించాడు. విశ్వాసంవలన మనం ప్రతిదానిని సాహసించుతాం. అంటే విశ్వాసం సందేహానికి కూడా సమ్మతిస్తుంది. పరీక్షింపబడని విశ్వాసం ఉన్నా వ్యర్థమే. గ్రుడ్డి నమ్మకం కంటె యథార్థమైన సందేహంలో ఎక్కువ మతం ఉంది. బాప్తిస్మమిచ్చు యోహానుకు తన సందేహాలు ఉన్నాయి (మత్తయి 11:3). నీవు నీ విశ్వాసాన్ని సందేహించ వచ్చు. అయితే నీ సందేహాలను ఎన్నడు నమ్మవద్దు. విశ్వాసానికి వ్యతిరేకమయ్యింది సందేహం కాదు, అవిశ్వాసం. యూదులు సందేహాన్ని బట్టి, అరణ్యంలో సంహరింప బడలేదు – అది వారి అవిశ్వాసం చేసింది (హెబ్రీ. 3:7-19). ఏదో యొక దానిని తెలిసికొనడానికి గాను మనం ప్రతిదానిని ఎరుగవలసిన అవసరం లేదు.

యోహానుకు తన సందేహాలున్నా, బాప్తిస్మమిచ్చు యోహానును గూర్చి ప్రభువైన యేసు నమ్మశక్యము కాని ప్రతిపాదనను చేశాడు: "... స్త్రీలు కనినవారిలో బాప్తిస్మమిచ్చు యోహాను కంటె గొప్పవాడు పుట్టలేదు" (మత్తయి 11:7-11). తనకు తానే నిశ్చయమైన విశ్వాసం విశ్వాసం కాకపోవచ్చు. దేవుడు లేకుండ బ్రదకడం చనిపోవడం అపాయకరమైనది! నీవు దేన్ని

రిస్కు తీసికొనకుండ ఉంటే, అంత రిస్కు కావచ్చు. అనుదినము క్రైస్తవులు తమ "విశ్వాసాన్ని గీతమీద" నిలుపుతారు. పరిపూర్ణమైన పరిస్థితులకు విశ్వాసము వాగ్దానం కాదు. మనలను ఎన్నడూ విడువని ఎడబాయని దేవునియందే మన విశ్వాసం (హెబ్రీ. 13:5).

## విశ్వాసం పని చేస్తుంది

ఆ పదం యొక్క ఏ నిర్వచనములోనైనా, "విశ్వాసం" పని చేస్తుంది. మన దేవుడు పని చేస్తాడు; ప్రభువైన యేసు మన రక్షకుడుగా ఉండే ఆయన సంకల్పం పని చేస్తుంది. ఆరోగ్యకరమైన బోధ పనిచేస్తుంది. విశ్వాసం శక్తివంతమైనది, విధేయతతో కూడినది. "క్రియలులేని విశ్వాసము మృతము" (యాకోబు 2:17-26). హెబ్రీ. 11లోని నిజమైన హీరో బైబిలు పాత్ర కాదు – అక్కడి హీరో విశ్వాసమే. విశ్వాసం తేడాను చూపుతుంది. పాపమునకు వ్యతిరేకమైనది మంచితనం కాదు, కాని విశ్వాసమే. అదేవిధంగా, పాపం యొక్క సారము దుష్టత్వం కాదు, కాని అవిశ్వాసమే. క్రైస్తవులు కానివారిని క్రైస్తవులుగా జీవింప ప్రయత్నించడం ఎందుకు విఫలమౌతుందో యిది వివరిస్తుంది. విశ్వాసం పని చేస్తుంది! మనం "విశ్వాసపు పనివారమై"యుండాలి. మనం "విశ్వాసపు క్రియలు" చేస్తాం, "ధర్మశాస్త్రపు క్రియలను" కాదు. ఒక వ్యక్తియందలి విశ్వాసం సమర్పణను కోరుతుంది (లూకా 6:46; యోహాను 14:15). విశ్వాసం అనేది ఒకటే మార్గం: "విశ్వాసము లేకుండ దేవునికి ఇష్టుడైయుండుట అసాధ్యము" (హెబ్రీ. 11:6).

విశ్వాసం దైనికమయ్యింది. నిన్న దేవుడు ప్రసాదించిన కృప నేడు నిలబెట్టలేదు. దేవుడు రేపటికి బలమును యివ్వడు – నేటికి మాత్రమే. అరణ్యంలో మన్నా అనుదినము అనుగ్రహింపబడింది. రక్షించే విశ్వాసము, జీవించే విశ్వాసము దైనికమైనవి. విశ్వాసాన్ని కుప్పలుగా ఉంచుకొనలేం లేక వేరొక చోటికి తరలించలేం. క్రైస్తవ జీవితం నిరంతరం తేలికగాను, సంతోషంగాను ఉండనవసరం లేదు. అది బలహీనులకొరకు కాదు. "నమ్ముచున్నాను, నాకు అపనమ్మకముండకుండ సహాయము చేయుము" అని కలవరపడిన తండ్రిగా మనం విలపిస్తాం (మార్కు 9:23, 24). "ఏమి సంభవించినా, నేను నీవాడనే, దేవా!" అని మనం చెప్పుదాం.

## వచ్చి, నాతో నడువుము.

"అయినను మనుష్య కుమారుడు వచ్చునప్పుడు ఆయన భూమిమీద విశ్వాసము కనుగొనునా?" (లూకా 18:8).

---

సూచన

[1]ప్రత్యేకించి – 1, 4-8, 10, 11, 13, 16-19, 23-28, 31-33, 37, 38, 40 వచనాలను పరికించి చూడు.